
# అభివృద్ధికి.... "సామకోటి" సాక్ష్యం ఈ సెల్ఫీనే..!!

అభివృద్ధి చెందిన రోడ్డుపై.....రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ.



పుట్టపర్తి మే 22 సీమ వార్త.

తెలుగుదేశం పార్టీ నూతనంగా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సూపర్ హాస్పిటల్ నుండి బ్రాహ్మపల్లి మీదుగా ఎనుములపల్లికి వెళ్ళే ప్రధాన రహదారిని, సెల్ఫీ ద్వారా చూపెడుతున్నానని రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు.అభివృద్ధి అంటే తెలుగుదేశం, తెలుగుదేశం అంటే అభివృద్ధి. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ రోడ్డు ను పట్టించుకున్న పాపాన పోలేదు. గుంతల మయంగా ఉన్న రోడ్డు వర్షా కాలంలో చాలా ఇబ్బందికి గురి అవుతున్న వాహన దారులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా రోడ్లు విస్తరణ పనులు జరుగుతున్నాయి.


సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

శనివారం 23 మే 2026


# పుట్టపర్తి ఇక డెవలప్మెంట్ కు ఘన కీర్తి..!!



....రూ.136 కోట్లతో పుట్టపర్తి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి పథకం

....బాబా ఆశీస్సులతో పుట్టపర్తి నియోజవర్గానికి భారీ పరిశ్రమలు

....రూ.51400 కోట్లతో అమడ గూరు మండలంలో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్

....అందరి చూపు పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి వైపే.

....ముఖ్యమంత్రి చంద్రబాబుతో పుట్టపర్తికి స్వర్ణయుగం

.....పుట్టపర్తి మున్సిపాలిటీకి శాశ్వత సమగ్ర త్రాగునీటి పథకానికి శంకుస్థాపన.

.... పాల్గొన్న...పల్లె సింధూర రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి







# పసుపు పండుగను సక్సెస్ చేద్దాం..!!



....వర్చువల్ విధానంలో మహానాడుని విజయవంతం చేద్దాం

...పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

....మహానాడుపై పార్టీ నాయకులతో సమావేశం

...క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

....తాగునీటి సమస్య ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించాలని ఆదేశం

# హవాలా కేసులో... యాదవ్ కర్తవ్యం అదుర్స్.

తెలంగాణ గడ్డపై క్రైమ్ శిక్షణలో సోమందేపల్లి ఎస్సై సుధాకర్ యాదవ్ కు ఫస్ట్ ప్లేస్.

....డార్క్ వెబ్ డ డీప్ వెబ్ క్రైమ్స్ శిక్షణలో మొదటి స్థానం.. ప్రశంస పత్రం అందుకున్న వైనం.






సోమందేపల్లి మే 22 సీమ వార్త.

సోమందేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. సుధాకర్ యాదవ్ , హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో నిర్వహించిన "ఇన్వెస్టిగేషన్ అఫ్ డీప్ అండ్ డార్క్నెట్ క్రైమ్స్ " పై అయిదు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం 18 మే 2026 నుండి 22 మే 2026 వరకు నిర్వహించబడింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి హాజరైన సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి నుండి ఐపీఎస్ స్థాయి వరకు ఉన్న పోలీస్ అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. డార్క్ వెబ్, డీప్ వెబ్, క్రిప్టోకరెన్సీ ఆధారిత నేరాలు, సైబర్ ఫ్రాడ్స్, డిజిటల్ ఫైనాన్షియల్ క్రైమ్స్ మరియు ఆధునిక సాంకేతిక దర్యాప్తు పద్ధతులపై నిపుణులు ఈ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ అధికారి యస్. సతీష్ కుమార్ పర్యవేక్షణలో ఛేదించిన ప్రతిష్టాత్మక హవాలా రాబరీ కేసు పై సోమందేపల్లి ఎస్.ఐ సమగ్ర కేస్ స్టడీని ప్రజెంట్ చేశారు. కేసు దర్యాప్తులో ఉపయోగించిన సాంకేతిక ఆధారాల విశ్లేషణ, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, నిందితుల గుర్తింపు,హవాలా డబ్బు ట్రయిల్ విశ్లేషణ సైబర్ కోణంలో దర్యాప్తు వంటి అంశాలను సమర్థవంతంగా వివరించినందుకు గాను, శిక్షణలో పాల్గొన్న అధికారులలో శ్రీ జి. సుధాకర్ యాదవ్ గారు మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా సి డి టి ఐ డైరెక్టర్ శ్రీ సల్మంతాజ్ పాటిల్, సర్టిఫికెట్ అఫ్ కంప్లీషన్ సర్టిఫికెట్ అఫ్ అప్రెసియేషన్ అందజేసి అభినందించారు. సర్టిఫికెట్‌లో "ఔట్స్టాండింగ్ డెడికేషన్ , ఆక్టివ్ పార్టిసిపేషన్ అండ్ కమిట్మెంట్ " చూపినందుకు ప్రత్యేకంగా ప్రశంసించడమైనది. ఈ విజయం శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని అధికారులు తెలిపారు. జిల్లా పోలీస్ అధికారి యస్. సతీష్ కుమార్, ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పోలీస్ సిబ్బందికి ప్రాధాన్యత ఇస్తూ శిక్షణలు అందించడం వల్లే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సహచర సిబ్బంది మరియు ప్రజలు సోమందేపల్లి ఎస్.ఐ కి అభినందనలు తెలిపారు.

# పది, ఇంటర్ ప్రతిభవంతులకు..24 న సన్మానం.

.... ఆజాదిక అమృత్ మహోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల మే 22 సీమ వార్త.

గోరంట్ల మండలంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గోరంట్ల మండల ప్రతిభావంత విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది, గోరంట్ల మండలంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల నుంచి మండల మొదటి, రెండవ మరియు మూడవ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు అలాగే ప్రతి పాఠశాల మరియు కళాశాల నుంచి కూడా మొదటి, రెండవ మరియు మూడవ ర్యాంక్ సాధించిన 73 మంది విద్యార్థులకు సన్మానం, నగదు పురస్కారం ప్రశంసా పత్రం మరియు



మెమెంటో తో సత్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ఎన్.వి.ఆర్ జ్యోతి కుమార్, మరియు డాక్టర్ రాజారాం,మాజీ డీన్ రామయ్య విద్యాసంస్థలు అదేవిధంగా కే గాయత్రి ఎకనామిక్ అడ్వైజర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ఉప విద్యాధికారి జాన్ రెడ్డప్ప అదేవిధంగా మండలంలోని అందరు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉన్నతాధికారులు, పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు ప్రజలు, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కమిటీ సభ్యులు అన్ని రంగాల, వర్గాల వారు పాల్గొంటున్నారు, కావున ఉన్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది, అదేవిధంగా ఎలక్ట్రాన్ మీడియా మరియు ప్రింట్ మీడియా పాత్రికేయ సోదరులంద రూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కమిటీ ప్రధాన కార్యదర్శి భక్తవత్సలం ఆర్గనైజింగ్ సెక్రటరీ దామోదర్ రెడ్డి మరియు ఆర్థిక కార్యదర్శి రెడ్డి కేశవ ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఆర్థిక పొదుపు భవిష్యత్తు లక్ష్యాలకు పునాది.

.... పులేరు లో కిశోర వికాసం కార్యక్రమం లో ఆర్థిక ప్రణాళిక పై బాలికలకు అవగాహన.

.... ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల మే 22 సీమ వార్త.

గోరంట్ల మండలం లోని పులేరు గ్రామంలో కిశోర వికాసం వేసవి శిక్షణా తరగతుల లో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి , ×జూా కౌన్సిలర్ శివలత ఆధ్వర్యంలో కిశోర బాలికలకు కిశోర వికాసం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈరోజు అంశం లో భాగంగా బాలికలకు డబ్బు యొక్క ప్రాముఖ్యత గురించి ,డబ్బును పొదుపు ఎందుకు ఎలా చేయాలి , డబ్బును ఏ విధంగా ఖర్చు చేయాలి,బాలికల భవిష్యత్తు లక్ష్యాలకు ఆర్థిక ప్రణాళిక ఎలా నిర్వహించుకోవాలి వంటి విషయాల పై ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ఐసిపిఎస్ కౌన్సిలర్ శివలత అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ బాలికలు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని ,ఆ లక్ష్య సాధనకు ముఖ్యంగా ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యం అని పేర్కొన్నారు .అందువలన వారు తమ కుటుంబ సభ్యుల సహకారం తో డబ్బును అనవసర విషయాలపై ఖర్చు చేయకుండా తెలివిగా ఉపయోగిస్తూ , ఖర్చు చేసే ముందు ఆలోచించాలి.ఈరోజు నుంచి కొంచెం ఆదా చేయడం వలన రేపు అది చాలా సహాయపడుతుంది.ఒక చిన్న ప్రణాళిక పెద్ద తేడాను కలిగిస్తుంది. ఐసిపిఎస్ కౌన్సిలర్ శివలత మాట్లాడుతూ బాలికలందరూ ఈరోజు నుండి ఒక పిగ్గీ బ్యాంకు ప్రారంభించి వారం వారం ఒక నిర్దిష్ట మొత్తాన్ని పొదుపు చేయాలని బాలికలకు సూచించారు . ఖర్చు నిర్వహణకు ఒక పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామైక్య సంఘం లీడర్ సునంద మరియు యానిమేటర్



పార్వతి సంఘాలలో ఎలా పొదుపు చేసుకుంటారు..దానిని ఎలా వినియోగిస్తారు అనేది బాలికలకు అవగాహన కలిగించారు. మహిళా సంరక్షణ కార్యదర్శి మాధురి మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల లో నేర్చుకొన్న అంశాలను మర్చిపోకుండా ఆచరించాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు మంజుల ,బాలికలు పాల్గొన్నారు.

# ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయించాలి:పి మహబూబ్ షరీఫ్

తనకల్లు,మే 22 సీమ వార్త న్యూస్.

?దేశవ్యాప్తంగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులపై టెట్ నిబంధన విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పలు రాష్ట్రాలు తమ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత కోసం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేస్తుంటే...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత విచారకరం, బాధకరం అని తనకల్లు మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.?1. మడమ తిప్పిన కూటమి ప్రభుత్వం -- విస్మరించిన లోకేష్ హామీ ?ఎన్నికల ప్రచారంలోనూ, ఆ తర్వాత సచివాలయంలో ఉపాధ్యాయ సంఘాలు వినతిపత్రం సమర్పించినప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు “ఉపాధ్యాయుల తరఫున ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తుంది, మీ ఉద్యోగాలకు ఢోకా లేదు” అని ఇచ్చిన హామీ నేటికి అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వ పెద్దల మాటలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయే తప్ప, ఆచరణలో శూన్యం. ?2. పొరుగు రాష్ట్రాలకున్న చొరవ ఏపీ ప్రభుత్వానికి లేదా??మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాలు తమ టీచర్ల ప్రయోజనాల కోసం న్యాయపోరాటం చేస్తుంటే, మన ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోంది??సుప్రీంకోర్టులో బలమైన రివ్యూ పిటిషన్ దాఖలు చేసి, ఉపాధ్యాయుల పక్షాన సీనియర్ న్యాయవాదులను నిలబెట్టడంలో ఏపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.?3. 20-30 ఏళ్ల సర్వీస్ ఉన్న సీనియర్లపై ఈ మానసిక వేధింపులేంటి? ?2011 కంటే ముందు ఎన్నో ఏళ్లుగా మారుమూల గ్రామాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ, ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దిన గురువులను, ఈ వయసులో వచ్చి “టెట్ పరీక్ష రాయండి” అని ఒత్తిడి చేయడం వారి అనుభవాన్ని, సేవలను అవమానించడమే.?ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం: ?తక్షణమే రివ్యూ పిటిషన్: ఇతర రాష్ట్రాల తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తక్షణమే సుప్రీంకోర్టులో అధికారికంగా బలమైన రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేయాలి.?పదోన్నతుల రక్షణ: టెట్ నెపంతో సీనియర్ ఉపాధ్యాయులకు రావలసిన స్కూల్ అసిస్టెంట్, హెడ్మాస్టర్ పదోన్నతులను నిలిపివేయాలనే ఆలోచనను విరమించుకోవాలి.?చట్ట సవరణకు ఒత్తిడి: విద్యా హక్కు చట్టం లోని సాంకేతిక లోపాలను సవరించి, 2011 కంటే ముందు నియమితులైన వారికి శాశ్వత మినహాయింపు



ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఉపాధ్యాయ లోకం ఓట్ల వేట కోసం కాదు... వ్యవస్థను నడిపించే చైతన్య కిరణాలు. ప్రభుత్వం ఇప్పటికైనా తన ఉదాసీన వైఖరిని వీడి, ఉపాధ్యాయుల పక్షాన నిలబడి లీగల్ పోరాటం చేయకపోతే, రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల ఉమ్మడి నిరసన సెగలను ఎదుర్కోక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బండారు సూర్య నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శులు సాయి రామ్ నాయక్,రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

## మద్దతు ధరకు రాగులు కొనగోలు చేస్తాం

- సింగల్ విండో- అధ్యక్షుడు గణేష్






**అమరాపురం మే 22 సీమవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆదేశాల ప్రకారం, 2025-26 రబీ సీజన్‌కు గాను అమరాపురం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రాగులను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని రైతు ఖాతాలోకే డబ్బులను కూడా జమ చేస్తామని సింగల్ విండో అధ్యక్షుడు ఎన్. గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా ధనుంజయ, దాదాపీర్ పాల్గొన్నారు. మండల కేంద్రమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో రాగులు మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతన్నలు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధర మరియు కొనుగోలు కేంద్రం వివరాలు కనీసక్వింటాల్ రాగుల ధర 4,886 రూపాయల ప్రకటించినట్లుకొనుగోలు కేంద్రాలు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలు కొనుగోలు కేంద్రాలుగా పనిచేస్తాయి..పంట నందు నమోదు చేసుకుని, ఈ కేవైసీ పూర్తి చేసుకున్న రైతుల నుండి మాత్రమే రాగులు సేకరించబడతాయి. ఈ అవకాశాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.హమాలీలేదారవాణాఏర్పాటు చేసుకుంటే, ఆ పైకాన్ని కూడా ప్రభుత్వం లెక్కల ప్రకారం నేరుగా రైతు ఖాతాకే అదనంగా జమ చేస్తారు.

## వివిధ పనులకు ఎమ్మెల్యే భరత్ రెడ్డి చే భూమి పూజ

బళ్లారి, మే22సీమవార్త:



బళ్లారిలోని 3వ వార్డులో గల ఏపీఎంసీ సర్కిల్ నుండి డి.ఎస్.పి కార్యాలయం వరకు సుమారు రూ. 4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు వీ. ప్రభంజకుమార్, కాంగ్రెస్ నాయకులు సుబ్బరాయుడు, వాసు రెడ్డి, స్థానికులు భరత్, కవిత, కుమరన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, బళ్లారిలోని 7వ వార్డులో గల బాపూజీ నగర్‌లోని కామేల ఆసుపత్రి సమీపంలో ఉన్న బాపూజీ నగర్ సర్కిల్ వద్ద ప్రధాన కాలువ, రహదారి మరియు కల్వర్టు నిర్మాణ పనులను భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు శివరాజ్, భరత్, కాంగ్రెస్ నాయకులు సుబ్బరాయుడు, స్థానిక నాయకులు బలరాజు, బుజ్జి, సతీష్, కవిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం, బళ్లారిలోని 8వ వార్డులో గల ఆర్డర్ గేట్ సర్కిల్ నుండి గంగమ్మ నాలా వరకు రూ. 4 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామాంజనేయ, నాయకులు సుబ్బరాయుడు, ఫకీరప్ప, యర్రిస్వామి, వెంకటరామ రెడ్డి, విష్ణు, ఆనంద్ రెడ్డి, సురేష్ బాబు, వి. వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## పురం లో... సర్వోదయ సంకల్ప శిబిరం.

.... ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డి.

.... పాల్గొన్న... పెనుగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాలసముద్రం నరసింహులు.

గోరంట్ల మే 22 సీమ వార్త.



ఆంధ్రప్రదేశ్ సర్వో దయ సంకల్ప శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరా రెడ్డి మూడు రోజులపాటు సర్వోదయ సంకల్ప శిబిరం సేవా మందిరంలో జరుగుతున్నది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘువీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో అసమానతలు ద్వేషం అణిచివేత ప్రజాస్వామ్యం పై దాడి తదితర అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగా గౌతం రామకృష్ణ యాదవ్ మడకశిర మాజీ ఎమ్మెల్యే కే సుధాకర్ కేటీ శ్రీధర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ నాగ మధు యాదవ్ పెనుగొండ ఇన్చార్జి నరసింహులు ధర్మవరం ఇన్చార్జి నరేష్ సోమందేపల్లి పరిగి మండల కన్వీనర్లు గంగాధర్ ఈశ్వర్ డాక్టర్ లక్ష్మీపతి వెంకటేష్ హిందూపురం కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ తిరుపాల్ రామంజి లాయర్ ఈశ్వర్ ప్రోగ్రాం ఆర్గనైజేషన్ సతీష్ పార్థన్ అనిల్ పులి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కిశోరి వికాసం లో....ఆర్థిక అంశాలపై అవగాహన.

... సూపర్వైజర్ రాధా ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల మే 22 సీమ వార్త.



సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని గోరంట్ల మండలంలోని సామాల పల్లి గ్రామం లో సీడీపీఓ డా. శాంతలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రాధ ఆధ్వర్యంలో కిశోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాలు లో భాగం గా సెషన్ 7 ఆర్థిక నిర్వహణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌమార బాలికల (11-18 ఏళ్ల వయస్సు) సమగ్ర అభివృద్ధి, భద్రత మరియు సాధికారత కోసం కిశోరి వికాసం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ చర్చ లో డబ్బు ప్రాముఖ్యత, మన అవసరాలకు, కోరికల కు డబ్బు ఎలా ఖర్చు చేయాలి, పొదుపు ఎలా చేయాలి ఎందుకు చేయాలి , పొదుపు ను నిర్లక్ష్యం చేసి అవసరాలకు కాకుండా కోరికల కు డబ్బు ఖర్చు చేయడం వలన భవిష్యత్తులో ఎటువంటి పరిస్థితులు. ఎదుర్కోవాల్సి ఉంటుంది, డబ్బు ను. సురక్షితంగా ఎలా ఎక్కడ నిర్వహించాలి. డబ్బు. ప్రణాళిక. బడ్జెట్. రోజు వారి ఖర్చులు ఏలా. నిర్వహించాలి వారం. తరువాత ఖర్చులను ఏలా సమీక్ష చేసుకోవాలి. పొదుపు చేసి న డబ్బు మన కోసం పని చేయాలంటే ఎందులో పెట్టుబడులు పెట్టాలి వంటి ఆర్థిక విషయాలు చర్చించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు అనిమీటర్ ఆంజనేయులు కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## చైల్డ్ మ్యారేజ్ పై బీ. గొల్లపల్లిలో అవగాహన.



గోరంట్ల మే 22 శివ వార్త.

మండలంలోని బి గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శాంత లక్ష్మి ఆదేశాల మేరకు గ్రామంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 11 నుంచి 18 సంవత్సరాల బాలికలకు బాల్యవివాహాల వల్ల జరిగే నష్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపునాడు తాడిమర్రి మండల అధ్యక్షునిగా కాడిశెట్టి ఇంద్ర

తాడిమర్రి మే 22 సిమ వార్త.



తాడిమర్రి మండల కాపునాడు అధ్యక్షునిగా కాడిశెట్టి ఇంద్ర కుమార్ ను నియమిస్తూ కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్,కాపునాడు రాయలసీమ అధ్యక్షులు పూల పాండురంగయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా కాడిశెట్టి ఇంద్ర కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బలిజలకు అధిక సీట్లకు కృషి చేస్తానని వారందరి గెలిపించుకుంటామని శ్రీకృష్ణదేవరాయల జయంతి ప్రభుత్వం నిర్వహించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేద విద్యార్థుల చదువు కోసం ఆదుకుంటామని బలిజల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన తాడిమర్రి బలిజ బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గర్భిణీ మహిళలకు అన్నదానం



**లేపాక్షి మే 22 సీమ వార్త :**

ప్రతి వారం నా తల్లి ఆశీస్సులతో అన్న దానం చేసి ఎంతో మంది గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చడం నా పూర్వ జన్మ పుణ్య?మని రామామణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రమా నందన్ తెలిపారు. లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ట్రస్ట్ అధినేత, సమా జ సేవకులు,కరణం రమానందన్ శుక్రవారం దాదాపు 45 మంది మహి ళలకు ఉచితంగా పౌష్టికాహారం అంద జేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది.కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృ మూర్తులకు (గర్భిణి లకు ) భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, రమా నందన్ గారి మిత్ర మండలి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**లేపాక్షి మే 22 సీమా వార్త:**



హిందూపురం శాసన సభ్యులు పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి లోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మండల అధ్యక్షులు అభిలాష్ సమక్షంలో ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన సేవల గురించి దిశా నిర్దేశం చేశారు. తరువాత ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించి వారి సమస్యను బట్టి , సమస్యకు పరిష్కారం చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మాట్లా డుతూ ప్రజా సమస్య ల పరిష్కార వేదికలో తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్య దర్శులు, విద్యుత్ అధికారులు, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ సిబ్బంది, విద్యా శాఖ అధి కారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు జయ కృష్ణ రెడ్డి, మారుతీ ప్రసాద్, ప్రకాష్,సి టి ఆంజనేయులు,కిష్టప్ప, శంకరా, మాజీ సర్పంచ్ సిద్దార్థ్, వీరశేఖర్, నాగరాజు, అంగిడి అంజి, రాజశేఖరరెడ్డి,లక్ష్మినారాయణ రెడ్డి, నరసింహాప్ప, వెంకట లక్ష్మి, అశ్వర్తప్ప, సిద్దలింగప్ప,వెంకటప్ప, రేవంత్, మూర్తి, గంగిరెడ్డి,ఐటీడీపి బాబా, మూర్తి, నరసింహారెడ్డి, డిష్ మంజు, నాయకులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం వేళ... వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాల్లో కావడి ప్రవీణ్ కుమార్ దంపతులు




**తనకల్లు:మే 22 సీమ వార్త న్యూస్...**

తనకల్లు మండలం తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్ లక్ష్మీదేవిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారు సమాజానికి ఒక గొప్ప ఆదర్శంగా నిలిచారు. తమ పెళ్లి రోజు సందర్భంగా ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా, అమడుగూరు మండలంలోని గాజులవారిపల్లె గ్రామం వద్ద ఉన్న "శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం"లో నివసిస్తున్న వృద్ధులకు తమ వంతు సాయాన్ని అందించారు. ?ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్-లక్ష్మీదేవి దంపతులు ఆశ్రమానికి విచ్చేసి, అక్కడ ఉన్న వృద్ధులకు బియ్యం ప్యాకెట్లు రోజువారీ అవసరాలకు ఉపయోగపడే నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... "మన జీవితంలో వచ్చే ప్రత్యేక రోజులను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సమాజంలో ఉన్న నిరుపేదలు, అనాథలు మరియు వృద్ధులకు సాయం చేయడం ద్వారా జరుపుకుంటే ఆ తృప్తి వేరుగా ఉంటుంది. వృద్ధులను ఆదరించడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. తమకు లభించిన ఈ ఆత్మీయ సాయానికి వృద్ధాశ్రమంలోని పెద్దలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్-లక్ష్మీదేవి దంపతులు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా దీవించారు.
ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

## తపాలా జీవిత బీమా ప్రజలకు ధీమా.

**పుట్టపర్తి మే 22 సీమ వార్త.**



తుపాల జీవిత బీమా ప్రజలకు ఎంతో ధీమా అని హిందూపురం పోస్టల్ సపార్టెంట్ రెడ్డి భాషా పేర్కొన్నారు. ఆయన శుక్రవారం గోరంట్ల సబ్ పోస్ట్ ఆఫీస్ నందు మండలంలోని బ్రాంచ్ పోస్ట్ పాస్టర్లకు పోస్ట్ మాన్ లకు సమావేశం నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్మికులకు ఉద్యోగస్తులకు తపాల జీవిత భీమా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం పొందవచ్చునని ఆయన తెలిపారు. తపాలా జీవిత బీమా ద్వారా పొదుపు ఉద్యోగస్తులు, కార్మికులు, రైతులు, రైతు కూలీలకు ప్రతి పోస్ట్ ఆఫీస్ లోనా భీమా సంకల్ప 1.0 లో భాగంగా మూడు రోజుల నుండి మేల నిర్వహిస్తున్నామని, ఇందులో ఎంతోమంది ప్రజలు పొదుపు పథకంలో సభ్యులుగా చేరాలని తెలిపారు. 2026 మార్చిలో రాష్ట్రంలోని హిందూపురం డివిజన్ తపాల జీవిత భీమా చేయడంలో ప్రథమ స్థానంలో నిలబడిందని అదే స్థానాన్ని ఈసారి కూడా నిలబెట్టాలని సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా లక్ష, 50, ప్రీమియం తెచ్చిన సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారికి ప్రశంసా పత్రాల తోపాటు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ అదనపు ఎస్పి శ్రీనివాసరావు, పోస్ట్మాస్టర్ బాదల్, తపాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటి పై సోలార్ కాంతులపై కృషి చేయండి.

..... ప్రజలకు అవగాహన కల్పించండి.... సబ్సిడీ రేట్లు తెలియజేయండి.

..... ప్రతి శుక్రవారం గార్బేజ్ క్లీనింగ్ నిర్వహించాలి.

..... మండల స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేసిన... జిల్లా డిపిఓ సమత.

**గోరంట్ల మే 22 సిమ వార్త**





పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సమత ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా సుర్యఘర్ పై గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించి సోలార్ ను ప్రతి ఇంటిపైన్ ఇన్స్టాల్ చేసుకొనే విధంగా మోటివేట్ చేయాలనీ ఆదేశించారు. ఇందులో ఎస్సీ ఎస్టీ కలాలకు పూర్తి ఉచితం బీసీలకు 2 కిలో వాట్స్ కు 60 వేల రూపాయలు సబ్సిడీ లభిస్తుంది మరియు 3 కిలో వాట్స్ కైతే 78,000 సబ్సిడీ లభిస్తుంది ఇన్స్టాల్ చేసిన వీక్ లో సబ్సిడీ అమౌంట్ అకౌంట్ నందుకు జమఅవుతుంది 20 సంవత్సరాల సర్వీస్ వారంటీ కూడా కంపెనీని బట్టి ఇస్తారు. సెన్సస్ మండల వ్యాప్తంగా ఇప్పటికే 83% పూర్తి చేసి ఉన్నారు. సి ఎస్ సి కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ 27 లో 20 పూర్తి అయినవి. ఏడు ఇంకా కన్స్ట్రక్షన్ స్టేజిలో ఉన్నాయి. ఐ హెచ్ ఎల్ 100% పూర్తి అయినవి. ప్రతి స్కూల్ నందు డ్రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ మరియు రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఉండేలాగా చూసుకోవాలని ఎంఈఓ కి మరియు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రతి గురువారము స్వచ్ఛ పథము కార్యక్రమము లో భాగంగా కనెక్టివిటీ రోడ్స్ ను శుభ్రపరచావలసినదిగా మరియు ప్రతి శుక్రవారము గార్బేజ్ క్లీనింగ్ చేయాలనీ ఆదేశించారు. హౌస్ టాక్స్ కలెక్షన్ 2026-27 సంవత్సరానికి సంబంధించి మే నెలలో కట్టినట్టు అయితే 5 పెర్సెంట్ డిస్కౌంట్ ప్రభుత్వము నుండి లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమల భాయ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయ్ భాస్కర్ ది ముమ్మాటికి హత్యే



**మడకశిర మే 22 :** పట్టణంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల మహా ర్యాలీ కార్యక్రమం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంత -రం ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా విచ్చేసిన ఎస్సి ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకేహరి ఎస్సి జనసంఘం అధ్యక్షులు దాసిగానిపల్లి కుళ్ళాయప్ప. బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ. జేబిపి గట్ట రామాంజినేయులు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్. నిజవల్లి బాబు, మాజీ ఎంపీపీ ఎల్ కె నరసింహప్ప, జడ్పీటీసీ భూతరాజు,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి రంగనాథ్,రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నరసింహ,లక్ష్మి నారాయణ, అమరాపురం నారాయణప్ప,తిప్పయ్య, సురేశ్,మాజీ సింగిల్ విండో నాయ కుడు చంద్ర, రోల్లా శ్రీనివాస్, ఆగలి కాంతరాజు, వందలాదిమంది మాదిగలు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ విజయ్ భాస్కర్ ది ముమ్మాటికి హత్యే నని పోలీసులు డాక్టర్లు రాజకీయ నాయకులు కుమ్మక్కై కేసును పూర్తిగా పక్కదారి పట్టించి, కల్లు తాగడం వల్లే మరణించాడని చెప్పే ప్రయత్నం చూస్తుంటే అధికార పార్టీకి అందరు కొమ్ముకాస్తూన్నారని స్పష్టంగా అర్థం అవుతుందాన్నారు. ఎస్సి జనసంగం నాయకుడు కుళ్లాయప్ప మాట్లాడుతూ ఉద్యమ నాయకునిగా ఎదిగి నేడు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న అంటే అది పూర్తిగా మాదిగలు పెట్టిన భిక్షాఅని అలాంటిది అధికారం వచ్చాక ఎదిగిన మూలాలను మరిచిపోయి వ్యవహరించడం భావ్యం కాదన్నారు. పదవులు ఎప్పటికీ శాశ్వతం కాదని జాతికి జరిగిన నష్టాన్ని మృతుని తల్లి హృదయ గోశను అర్థం చేసుకొని విజయ్ భాస్కర్ మృతి మిస్టేరి చెందించుటకు కృషి చేయాలన్నారు. బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ మాట్లాడుతూ విజయ్ భాస్కర్ ఇంటికి వెళ్లి ఏదైతే చెప్పావో ఆ విధంగా నడుచుకోవడానికి ప్రయత్నించాలే గాని గాంబిర్యాలకు పోయి పాపాల మూట కట్టుకోవద్దని సూటిగా చెప్పారు అధికారుల సైతం ఒత్తిడికి తలకి మందలపల్లి గ్రామం అంతా విజయ్ భాస్కర్ ది హత్యని ముక్తకంఠంతో పోషిస్తుంటే మీరేమో చిన్న పిల్లలకు చెప్పినట్లు కల్లి బుల్లి మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహ మూర్తి మాట్లాడుతూ విజయ్ భాస్కర్ మృతి చెంది నెల రోజులు కావస్తున్న పోలీసులు తీరు చూస్తుంటే జరిగిన దారుణాన్ని కప్పిపుచ్చే క్రమంలో ఎన్నో అబద్ధాలు చెబుతూ నిజాన్ని సమాధి చేయాలని చూస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని విజయ్ ది హత్యే నని తేలే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపాక అధ్యక్షులు ఎం ఆర్ హనుమంతు మాట్లాడుతూ పెద్ద పెద్ద చదువులు చదువుకొని భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ఉద్యోగాలు పొందిన పోలీసులు డాక్టర్లు ఫోరెన్సిక్ నిపుణులు అందరు కలిసి రాజకీయ ఒత్తిడికి లోనై మాదిగ విజయ్ భాస్కర్ మృతిని న్యాయబద్ధమైన కోణంలో విచారించకుండా అధికార పార్టీ చెప్పిందే శాసనంగా భావించి తీరని ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు విజయ్ భాస్కర్ ది ముమ్మాటికి హత్యే నని మిస్టరీని కాలగర్భంలో కలిపే ప్రయత్నం అందరూ చేస్తున్నారని ఇది ఏ మాత్రం సరి కాదని వెంటనే విజయ్ భాస్కర్ బాడికి రీప్ పోస్ట్ మార్టం నిర్వహించి కర్ణాటక గాని లేదా తమిళనాడు నిపుణులైన వైద్య బృందంతో పోస్టుమార్టం నిర్వహించి నిజాలను నిగ్గ తేల్చాలన్నారు అదేవిధంగా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కేసు పై పూర్తి దర్యాప్తు చేయించి ఏదైతే విజయభాస్కర్ కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తపరిచి నలుగురు పేర్లను ఇచ్చారో వారిని వెంటనే అదుపులోనికి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి ఎస్సీ అట్రాసిటీ తోపాటు హత్యనేరం కింద కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు పంపే వరకు పోరాటం కొనసాగిస్తామని జూన్ 9వ తేదీ లోపు విజయ్ మృతి పై మిస్టరీని ఛేదించిన యెడల జూన్ 10వ తేదీ నా మృతుని కుటుంబ సభ్యులతో పాటుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది మాదిగల తో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు జేబిపి గట్టరామాంజినేయులు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్. నిజవల్లి బాబు, మాజీ ఎంపీపీ ఎల్ కె నరసింహప్ప, జడ్పీటీసీ భూతరాజు,కార్యదర్శి రంగనాథ్,రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నరసింహ,లక్ష్మి నారాయణ,అమరాపురం నారాయణప్ప,తిప్పయ్య, సురేశ్,మాజీ సింగిల్ విండో నాయకుడు చంద్ర, రోల్లా శ్రీనివాస్,ఆగలి కాంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. డి శ్రీనివాసమూర్తి భేటీ

**మడకశిర మే 22 సీమ వార్త ౦**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యునిగా ఉన్న డాక్టర్ శ్రీనివాస్ మూర్తి సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి జిల్లాలోని హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు సిద్ధంగా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తాగునీరు, పారిశుధ్యం, పోషకాహారం, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరడం జరిగిందన్నారు. పిల్లల సంక్షేమం నాణ్యమైన విద్య అందించడంలో జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ తెలియజేశారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నామని ఈ సందర్భంగా తెలిపారు..



## ఘనంగా శ్రీ లక్ష్మీ నిడిమామిడమ్మ దేవి 24 వ సంవత్సర మండల పూజ , అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

**మడకశిర మే 22 సీమ వార్త**



మండల పరిధిలోని గౌడనహళ్లి పంచాయతీ జమ్మానిపల్లి గ్రామం లో వెలసిన శ్రీ లక్ష్మీ నిడిమామిడమ్మ దేవి 24 వ సంవత్సరం మండల పూజ సందర్భంగా ఆలయ ప్రాంగణం లో గ్రామం లో పాడి పంటలు బాగా పండాలని వర్షాలు రావాలని హోమాలు చేసి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ఊరేగింపు చేసి శుక్రవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆర్థిక సహాయం అందజేత

- నష్టపోయిన బాధితులకు భరోసా,
- నష్టపోయిన బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర మే 22 సీమ వార్త**



నియోజకవర్గం పరిధిలోని రొళ్ల మండలం కాకి పంచాయతీ లక్కప్పనపల్లి వడ్రహట్టి గ్రామానికి చేందిన వీరనాగమ్మ కిష్టప్ప చెందిన పూరి గుడిస గురువారం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోవడం జరిగింది. విషయం వాట్సాప్ మెసేజ్ ద్వారా తెలుసుకున్న శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు తాత్కాలిక షెడ్డు నిర్మాణం కొరకు నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని సదుద్దేశంతో తక్షణ సహాయం కింద మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం శుక్రవారం అందజేయడం జరిగింది. అందుకు ఆ కుటుంబ సభ్యులు శాసనసభ్యులు కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంచిటి వక్కలుగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, కన్వీనర్ జీకే ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రోల్లకొండ రామకృష్ణ, క్లస్టర్ కో కన్వీనర్ గుడ్డ గుడికి మారుతి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ కొత్త పాల్యం మంజునాథ్, సింగల్ విండో డైరెక్టర్ భరత్ కుమార్ మీసేవ వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్ర,,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సీమ వార్త
తెలుగు దినపత్రిక

# శ్రీ రామకృష్ణ వివేకానంద ఆశ్రమ అభివృద్ధికి రూ. 10 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి

బళ్లారి, మే 22సీమవార్త:

గత నెల ఇచ్చిన హామీ మేరకు, మా 'టచ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్'సంస్థ తరపున శ్రీ రామకృష్ణ వివేకానంద ఆశ్రమానికి రూ. 10 లక్షల చెక్కును అందజేశాము. ఆశ్రమ కార్యకలాపాలు సజావుగా, సామరస్యపూర్వకంగా సాగాలని ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి ఆకాంక్షించారు. నగరంలోని గాంధీనగర్‌లో ఉన్న శ్రీ రామకృష్ణ వివేకానంద ఆశ్రమాన్ని ఆయన సందర్శించి, ఆశ్రమ అభివృద్ధి నిమిత్తం రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. మానవ వికాసం కోసం నైతిక విలువలను దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేయడానికి శ్రీ రామకృష్ణ వివేకానంద ఆశ్రమం కృషి చేస్తోందని, ఈ మహత్తర సేవ నగరంలో ఆరంభం నుంచే కొనసాగుతోందని, భవిష్యత్తులో కూడా ఇది ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. గత నెల జరిగిన ఒక కార్యక్రమంలో తాను ఇచ్చిన హామీని నెరవేర్చానని ఆయన తెలిపారు. అదే విధంగా, సాధువుల నివాసం కోసం గదుల నిర్మాణం కూడా త్వరలోనే ప్రారంభమవుతుందని, తాను సూచించిన తేదీన అధికారులు వచ్చి స్థలాన్ని పరిశీలించి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పనులను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఆశ్రమం తరపున శ్రీ మంగళనాథ్ ఆనంద్ జీ ఈ చెక్కును స్వీకరించి, ఎమ్మెల్యేలను ఆశీర్వదించి ప్రసంగించారు. ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు చెక్కును అందజేశారని ఆయన తెలిపారు. తామే స్వయంగా వచ్చి చెక్కును తీసుకుంటామని చెప్పినప్పటికీ, ఆయనే స్వయంగా వచ్చి చెక్కును అందజేయడం ఆయన నిరాడంబరతకు నిదర్శనమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తమ పార్టీ నాయకులు వాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు నిజమైన దళిత ద్రోహి

కూటమి ప్రభుత్వంలోనే దళితులపై దాడులు దౌర్జన్యాలు

.దళితులంటే చంద్రబాబుకు చిన్నచూపు

జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు నరసింహామూర్తి, కమిటీ సభ్యులు

మడకశిర మే 22 సీమ వార్త

పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అదేవిధంగా సింగనమల లో ఎమ్మెల్యే బండారు శ్రావణి గత వైసిపి ప్రభుత్వం పై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై కొన్ని నిరాదరణ ఆరోపణలు చేస్తూ దళితుల ద్రోహిని వైఎస్ జగన్ అని మాట్లాడడం జరిగింది. వీరి మాటల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శుక్రవారం జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి మాట్లాడుతూ... నిజంగా దళితులకు ద్రోహం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గంటపదంగా చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ పుట్టుకతనే దళితుల వ్యతిరేకంగా పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ 1983 జనవరి 5వ తేదీన ఆరోజు అసెంబ్లీ ఎన్నికలు వస్తే చిత్తూరు జిల్లా పాదిరి కుప్పం గ్రామంలో ఒక దళిత సామాజిక సామాజిక చెందిన హరిజనులను దాదాపు 40 ఇళ్లకు నిప్పు పెట్టినటువంటి నాయకులు తెలుగుదేశం పార్టీకి చెందినవారు అందులో నలుగురు సజీవ దహనం చెందినారు. ఇలాగా చెప్పుకుంటూ పోతే ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలోనే ప్రకాశం జిల్లా కారంచేడు లో ఆరు మందిని ఊచకోత కోసి చంపడం జరిగింది. ఆ గ్రామంలో మహిళల్ని వివ్చేసిన రహితంగా కొడుతూ అగాయిత్యానికి పాల్పడినారు. అంతేకాదు గుంటూరు జిల్లా నీరుకొండ గ్రామంలో నవ దంపతులు పెళ్లి చేసుకొని ఊరేగింపుగా వెళుతుంటే తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక సామాజిక వర్గం నాయకులు మీరు ఊరేగింపు చేయకూడదని వారి పైన దాడి చేసి ఐదు మందిని హత్య చేసినటువంటి సంఘటన తెలుగుదేశం పార్టీని తెలియజేస్తున్నాం ఆనాటి నుండి నేటి కూటమి ప్రభుత్వం వరకు దళితులను టార్గెట్ చేస్తూ ఒకపక్క దళిత వ్యక్తిని హత్య చేస్తూ దళిత మహిళలని అత్యాచారం చేస్తూ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారు సాక్షాత్తు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఒక మహిళ రుణం చెల్లించలేదని చెట్టుకు కట్టేసి కొట్టి హింసించినటువంటి సంఘటన మనం అందరం చూశాం. అదేవిధంగా తిరుపతి లో ఇంజనీరింగ్ విద్యార్థిని కిడ్నాప్ చేసి అతనిపై దాడి చేసి మూత్రం తాగించినటువంటి సంఘటన కూటమి ప్రభుత్వాన్ని అంతేకాదు మన సత్యసాయి జిల్లాలో రాప్తాడు నియోజకవర్గం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో ఒక మైనర్ బాలికపై 14 మంది అత్యాచారం చేసి దగా చేస్తే ఈరోజుకి కూడా కూటమి ప్రభుత్వం నోరు ఇప్పలేదు అలాగే పల్నాడు జిల్లా మాందా సల్మాన్ హత్య కర్నూలు జిల్లాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రమేష్ హత్య నియోజకవర్గం గుడిబండ మండలం మందలపల్లి గ్రామానికి చెందినటువంటి విజయ్ భాస్కర్ అనుమానాస్పద మృతికాని కుటుంబ సభ్యులు హత్యానే చెప్తున్నారు. ఈ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో దళితులపై హత్యలు చేస్తూ దళిత మహిళలపై అత్యాచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారు .గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన క్యాబినెట్లో ఐదు మంది దళితులకు మంత్రి పదవులు ఇచ్చినటువంటి ఘన చరిత్ర జగన్మోహన్ రెడ్డి గారిది అని చెప్పి తెలియజేస్తున్నాం అందులో ఇద్దరు కు ఉపముఖ్యమంత్రిగా నియమిస్తూ దళిత మహిళకి హోంశాఖ కేటాయించడం జరిగినది అలాగే ఈ రాష్ట్రంలో 5 సంవత్సర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలంలో నా ఎస్సీ నా ఎస్టి దళిత వర్గాలని అక్కున చేర్చుకొని దాదాపు 60 వేల కోట్ల రూపాయలు డిపిటి ద్వారా నేరుగా దళిత వర్గాలకు అందించినటువంటి ఒక మహోన్నతమైనటువంటి వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తెలియజేస్తూ ...నేటికీ కూటమిత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిపోతున్న ఎలక్షన్ ముందర దళితులకు ఇచ్చినటువంటి వాగ్దానాలన్నీ విస్మరించి కేవలం దళితులపై దాడులు చేస్తూ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారు కోట విప్లవతో అధికారంలోకి వస్తే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పిస్తాం రుణాలు అందిస్తామని చెప్పి నేటికీ ఒక్క లబ్ధిదారునికి కూడా రుణం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు కేవలం దళితుల్ని ఓటు బ్యాంకు గాని చూస్తూ ఓట్లు వేయించుకుంటున్నారు తప్పిస్తే దళితులకు చేసింది శూన్యమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తరపున తెలియజేస్తున్నాం .ఇప్పటికైనా దళితులు దళితులకు ఇచ్చినటువంటి వాగ్దానాలు నెరవేర్చాలని లేనిపక్షంలో...



# మహానాడును జయప్రదం చేయాలి

- నియోజకవర్గంలో ప్రతిక్లస్టర్ లో మహానాడు విజయవంత కావాలి

- ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని నియోజకవర్గవ్యాప్తంగా సద్వినియోగం చేసుకోవాలి

నాయకులు, కార్యకర్తలకు ఎం.ఎస్.రాజు పిలుపు

మడకశిర మే 22 సీమ వార్త

తెలుగుదేశంపార్టీ పెద్దపండుగ, పసుపు పండుగ మహానాడు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో పెద్దఎత్తున విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ పార్టీ నేతలతో ఎం.ఎస్.రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 27, 28తేదీల్లో క్లస్టర్ వారీగా ఆన్ లైన్ లో జరగనున్న మహానాడు కార్యక్రమం, దాని ఏర్పాట్లు తదితర అంశాలపై నాయకులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. పార్టీ పిలుపు మేరకు ఈ యేడాది మహానాడు కార్యక్రమం వర్చువల్ గా జరగనున్న నేపథ్యంలో క్లస్టర్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎం.ఎస్.రాజు వివరించారు. ప్రతి క్లస్టర్ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని, 100అంగుళాల ఎల్.ఈ.డీ స్క్రీన్ ఏర్పాటు చేసుకోవాలని, ల్యాప్ టాప్, ఇంటర్నెట్ సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని, ట్రైపాడ్ తో కూడిన కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, సౌండ్ సిస్టం ఏర్పాటు విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తదితర అంశాలన్నీ నాయకులకు ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతి క్లస్టర్ లో 300కు తగ్గకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనేలా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకుని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎల్ నినో ప్రభావం, వేడి వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యకర్తలకు నిత్యం మంచినీరు, మజ్జిగ, నాణ్యమైన ఆహారం, అల్పాహారం వంటి వాటి పంపిణీలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని మడకశిర నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని, ఈ విషయంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, లక్ష్మీనరసప్ప, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, దాసిరెడ్డి, కుమారస్వామి, గణేష్, మద్దన కుంటప్ప, ఒకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, క్లస్టర్ ఇన్చార్జీలు రొల్ల కొత్తపాలెం మంజునాథ్, ఆకలి శివకుమార్, గుడిబండ బాలేపల్లి రాజు, చిత్త శేఖర్ యాదవ్, మడకశిర మురళి బాబు, రంగయ్య గౌడ్, నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పాముకాటుతో తెలంగాణ వాసి మృతి.

గోరంట్ల మే 22 సీమ వార్త.

మండలంలోని మల్లాపల్లి గ్రామ సమీపంలోని ఒక షెడ్డులో నిద్రిస్తుండగా శుక్రవారం పాముకాటుకు గురై తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లా పెద్దవనుడి మండల వాసి వడ్డేమాన్ బుచ్చయ్య (51) మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు.



## మడితేటమ్మ జాతర ఏర్పాట్లపై పోలీసుల పరిశీలన

టి సుండుపల్లి మే 22 సీమ వార్త

మండలంలో నిర్వహిస్తున్న మడితేటమ్మ జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని సీఐ మస్తాన్, ఎస్సై హుస్సేన్ పరిశీలించారు. జాతరకు భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన అధికారులు, ఆలయ పరిసరాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిఐ మస్తాన్ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, రాత్రి వేళల్లో గస్తీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



## బళ్లారిలో శాంతి భద్రతలకు బంధం కలిగిస్తే చర్యలు తప్పవు: రౌడీ షీటర్ల పరేడ్ లో జిల్లా ఎస్పీ డా. సుమన్ పన్నేకర్ హెచ్చరిక

బళ్లారి, మే 22 సీమవార్త:

నగరంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎటువంటి కార్యకలాపాలనైనా సహించేది లేదని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ డి. పెన్నేకర్ హెచ్చరించారు. నగరంలోని పోలీసు డి ఏ ఆర్ మైదానంలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధికి చెందిన ఎం ఓ బి షీటర్లు, రౌడీ షీటర్లతో పరేడ్ నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజల్లో భయాందోళనలు సృష్టించేవారిపై, ఇతరులను వేధించేవారిపై మరియు అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, సాధారణ జీవితాన్ని గడపాలని ఎస్పీ వారికి సూచించారు. ఒకవేళ వారు తిరిగి నేర కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తేలితే, వారిపై నిరంతర నిఘా ఉంచుతామని, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ పోలీసు స్టేషన్లకు చెందిన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## సెన్సెస్ను 100శాతం పూర్తి చేయాలి

- తహసిల్దార్ లక్ష్మీనరసింహం

అమరాపురం మే 22 సీమ వార్త

మండలంలోని గ్రామ ప్రజలకు అందరికి గ్రామ రెవెన్యూ అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడమైనది ఏమనగా, మీ మీ గ్రామాలలో సెన్సస్ చేయని ఇండ్లు ఉన్నట్లయితే గ్రామమంతా మరోసారి తిరిగి పరిశీలించగలరని తహసిల్దార్ లక్ష్మీనరసింహం పేర్కొన్నారు. ఎక్కడైనా సెన్సస్ చేయని ఇంటి యొక్క ఫ్యామిలీ మెంబర్స్ వివరాలను పూర్తి చేయకుంటే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేసి నమోదు పూర్తిచేయించగలరు. సెన్సస్ ప్రక్రియ 100 శాతం పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరడమైనది. భవిష్యత్తులో ప్రభుత్వం గ్రామ అభివృద్ధి చేయడానికి కాబట్టి ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఇంటి యొక్క మరియు ప్రతి వ్యక్తి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా చూడగలరు.



## అఖిల భారత కరాటే ఛాంపియన్‌షిప్‌లో కర్ణాటక ప్రదర్శన: బళ్లారి కరాటే క్రీడాకారులకు అవార్డుల పంట




బళ్లారి, మే22సీమవార్త:

అస్సాంలోని గౌహతిలో గల బోగేశ్వర్ ఇండోర్ స్టేడియంలో వరల్డ్ ట్రెడిషనల్ షోటోకాన్ కరాటే ఫెడరేషన్ నిర్వహించిన 24వ అఖిల భారత కరాటే ఛాంపియన్‌షిప్‌లో కర్ణాటక జట్టుకు చెందిన కరాటే క్రీడాకారులు అద్భుతంగా రాణించి రాష్ట్రానికి కీర్తిని తెచ్చారు. ట్రెడిషనల్ షోటోకాన్ కరాటే అకాడమీ కర్ణాటక తరపున పాల్గొన్న బళ్లారి మరియు విజయనగర్ జిల్లాలకు చెందిన కరాటే క్రీడాకారులు వివిధ కుమిటే మరియు కటా విభాగాలలో అవార్డులు గెలుచుకుని ప్రశంసలు అందుకున్నారు. తోరంగల్ జిందాల్ పాఠశాలకు చెందిన యశ్ రాజ్, అక్షుభ్య, సాగర్ కవాసి, రిహాన్ ఠాకూర్, మినీషా మిస్త్రీ తదితరులు పతకాలు సాధించారు. ఇది కాకుండా, సరస్వతి కులకర్ణి, బింద్యా, ధనిష్ రెడ్డి, అన్మోల్ కుమార్, రేవంత్ రెడ్డి, సూర్య దర్శిని, నవీన్ కె మరియు కొండయ్యతో పాటు మరెందరో తమతమ విభాగాలలో మంచి ప్రదర్శన కనబరిచారు.

అవార్డులు గెలుచుకున్న కరాటే మాస్టర్లను ట్రెడిషనల్ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కట్టేస్వామి, టెక్నికల్ డైరెక్టర్ సుభాష్ చంద్ర, జిందాల్ విద్యామందిర్ ప్రిన్సిపాల్, క్రీడా అధికారులు మరియు వివిధ కరాటే కోచ్‌లు అభినందించారు.



## ఓటరు నమోదుపై రాజకీయ నాయకులతో ఆర్డిఓ సమావేశం



మడకశిర మే 22 సీమ వార్త

ఓటరు నమోదు అధికారి , రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆనంద్ కుమార్ అధ్యక్షతన రాజకీయ నాయకుల పార్టీల సమావేశం శుక్రవారం ఆడియో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం ఎస్ ఐ ఆర్కు సంబంధించి ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించడమైనది. అలాగే యేసయ్య కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించడమైనది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు తమకు సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఏ ను వెంటనే నియమించుకొని, వారి జాబితాను ఓటరు నమోదు అధికారి కార్యాలయానికి అందజేయాలని సూచించడమైనది. అదేవిధంగా, పోలింగ్ కేంద్రాలలో 1200 మందికి పైగా ఓటర్లు ఉన్నచో, ఆయా పోలింగ్ కేంద్రాలను విభజించుటకు సంబంధించి సహాయ ఓటరు నమోదు అధికారులు తహసిల్దార్లకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది. ఈ అంశాన్ని కూడా సమావేశంలో ప్రస్తావించడమైనది. సదరు సమావేశానికి మడకశిర నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లు, ప్రజా ప్రతినిధులు, ఎన్నికల సీనియర్ సహాయకులు ఈ ఎస్ ఏ ఎన్నికల ఆపరేటర్లు హాజరైనారు. రాజకీయ నాయకులు వైకాపా తరపున లక్ష్మీనరసిగౌడ్, మల్లికార్జున, టిడిపి తరపున కోతలగుట్ట లోకేష్, శివకుమార్, బిజెపి తరపున చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా వేదిక కార్యక్రమం. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర మే 22 సీమ వార్త





ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం క్యాంపు కార్యాలయం చేరుకోవడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, కన్వీనర్లు రూరల్ కన్వీనర్ నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, లక్ష్మీ నర్సప్ప, పట్టణ కన్వీనర్ నాగరాజు, ఒక్కలిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, దాసి రెడ్డి, కుమారస్వామి, గణేష్, మద్దనకుంటప్ప, గుడ్డు గుడికి మారుతి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు కొత్తపాలెం మంజునాథ్, ఆకలి శివకుమార్, గుడిబండ బాలేపల్లి రాజు, చిత్ర శేఖర్ యాదవ్, మురళి బాబు, భరత్ కుమార్, ఏపీఐఏసీ డైరెక్టర్ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, ఉగ్ర గౌడ, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ దారులు లైవ్ వెరిఫికేషన్ చేసుకోవాలి

**సికింద్రాబాద్ :** ఆసరా పెన్షన్ లబ్ధిదారులు లైవ్ వెరిఫికేషన్ అప్డేట్ కచ్చితంగా చేసుకోవాలని సికింద్రాబాద్ మండల్ రెవెన్యూ ఆఫీసర్ పాండు నాయక్ మీడియాకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు అందిస్తున్న ఆసరా పింఛన్ లైవ్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టిందని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సికింద్రాబాద్ మండల్ పరిధిలోని 17500 మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల లైవ్ వెరిఫికేషన్ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ తీసుకునే లబ్ధిదారున్ని లైవ్ స్కానింగ్ ఫోటో సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి తీసుకుంటున్నారని తెలిపారు. ఫోటో తీసుకునే సమయంలో కచ్చితంగా ఆధార్ కార్డు నెంబరు నమోదు చేసి చేస్తున్నామని వివరించారు. కొన్ని ప్రాంతాలలో స్థానికంగా ఉన్నటువంటి నాయకుల సహకారంతో కమ్యూనిటీ హాల్లో నీడ పట్టున ఉండేవిధంగా లబ్ధిదారులకు సమాచారాన్ని అందించి లైవ్ వెరిఫికేషన్ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల జూన్ 15వ తేదీ వరకు లైవ్ వెరిఫికేషన్ సికింద్రాబాద్ మండల పరిధిలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని లైవ్ వెరిఫికేషన్ ఫోటో దిగాల్సిందిగా కోరారు. లైవ్ వెరిఫికేషన్ లో ఫోటో దిగని మునుముందు ఈ ఆసరా పింఛన్ కి అనహర్హుల జాబితాలో చేరుస్తామని తెలిపార. కొన్ని అన్వాయ కారణాలవల్ల సాఫ్ట్వేర్ అప్డేట్ తో పాటు నెట్వర్క్ మొరా ఇస్తే తాత్కాలికంగా సేవలు నిలిపి తిరిగి కొనసాగిస్తామని తెలిపారు.

# మారెమ్మ దేవి ఆలయంలో... కంటి అద్దాలు పంపిణీ.





- .....వృద్ధులకు డాక్టర్. బి. దేవిరాజు స్వామి చేతుల మీదుగా అందజేత.

**గోరంట్ల మే 22 సీమ వార్త :** గోరంట్ల మండలం గుమ్మయ్య గారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో మానవతా సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన స్మైలింగ్ హార్ట్స్ ప్రీ స్కూల్ యాజమాన్య సభ్యులు పాల్గొని తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పేద మరియు వృద్ధులకు ఉపయోగపడే విధంగా 10 మంది వృద్ధులకు ఉచితంగా కంటి అద్దాల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే అనేక మంది వృద్ధులు కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ బి. దేవిరాజు స్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులకు కంటి చూపు సమస్యలు అధికంగా ఉంటాయని, సరైన సమయంలో అద్దాలు అందితే వారి దైనందిన జీవితంలో మార్పు వస్తుందని అన్నారు. బెంగళూరుకు చెందిన షాజద్ మాట్లాడుతూ సేవ చేయడం ద్వారా కలిగే ఆనందం ఎంతో గొప్పదని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, పుటక శంకరసాయినాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక యువకులు మరియు సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘన

-------పేకాట ఆడుతూ రెండవసారి పట్టుబడడంతో జైలుకు తరలించిన లేపాక్షి పోలీసులు

------- సి ఐ జనార్ధన్

లేపాక్షి మే 22 సీమ వార్త :

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపూరం డీఎస్పీ కె.వి. మహేష్ పర్యవేక్షణలో, హిందూపూరం రూరల్ సర్కిల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర ఆధ్వ ర్యంలో శుక్రవారం ప్రజా శాంతి భద్రత లకు విఘాతం కలిగిం చే చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. లేపాక్షి మండలం తిలక్ నగర్ కి చెందిన జి. మెగా హర్ష గతంలో పేకాట నిర్వహించిన కేసులో లేపాక్షి పోలీస్ స్టేషన్‌లో 2024 గ్లాంబింగ్ నమోదైన నేపథ్యంలో, భవిష్య త్తులో ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేందుకు సెకండ్ 126 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం 115/2025 ద్వారా ఒక సంవ త్సరం పాటు బైండోవర్ చేశారు. అదేవిధంగా రూ.5 లక్షల స్వీయ భద్రతా బాండ్ అమలు చేయించబడింది. అయితే, పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా మళ్లీ రెండవ సారి పేకాట ఆడుతూ శుక్రవారం మరోసారి పట్టుబడడంతో మరో కేసు నమోదు చేయబడింది. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన విష యాన్ని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ , తహశీల్దార్ సౌజన్య లక్ష్మి కి నివేదించగా, బాండ్ ఉల్లంఘనపై నోటీసులు జారీ చేసి వివరణ కోరారు. సరైన సమాధానం ఇవ్వడంలో విఫలమైనందున డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేయగా, హిందూపూఏం రూరల్ సర్కిల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర పర్య వేక్షణలో నిందితుడిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు.

**పోలీసుల హెచ్చరిక.**

బైండోవర్ చేసిన వ్యక్తులు మళ్లీ మట్కా, పేకాట, బెట్టింగ్, గొడవలు, బెదిరింపులు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే



పోస్టులు వంటి చట్టవ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సి ఐ జనార్ధన్ హెచ్చరించారు. బాండ్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు, డిటెన్షన్, జైలు శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజా శాంతి భద్రతలను భంగం కలిగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, చట్టాన్ని గౌరవించి సమాజం లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సి ఐ విజ్ఞప్తి చేశారు.

# కస్తూరిబా స్కూలు సందర్శించిన ... జిల్లా సర్వ శిక్ష సమన్వయకర్త.

చెన్నేకొత్తపల్లి మే 22 సీమ వార్త.

సమగ్ర శిక్ష శ్రీ సత్యసాయి జిల్లా అదనపు పథక సమన్వయకర్త ఏ . వెంకటేశు గురువారం చెన్నేకొత్తపల్లి కేజీబీవీ లో నిర్వహిస్తున్న 10వ తరగతి రెమెడియల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి విద్యార్థి తప్పకుండా పదో తరగతి ఉత్తీర్ణత సాధించి, ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా మోటివేషన్ అందించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల ఫలితాలు, వారి అభ్యాస ప్రగతి, బోధన విధానాలపై సమీక్ష నిర్వహించారు. రెమెడియల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ నాణ్యతను





పరిశీలించడంతో పాటు కిచెన్ మరియు స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. కేజీబీవీలో కొనసాగుతున్న సివిల్ వర్క్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఏఈ గారికి సూచించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి గదుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అడ్మిషన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించి, పదో తరగతి అనంతరం విద్యను మధ్యలో నిలిపివేయకుండా కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత , సమగ్ర శిక్ష ఏఈ , కేజీబీవీ ప్రిన్సిపాళ్లు సువర్ణ, సునీత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ కు జన సైన్యం కన్నీటి జోహార్లు.







...తాడిపత్రి మండల అధ్యక్షుడు శ్రీ కిరణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో జనసేన వర్గాల్లో విషాద ఛాయలు.

...తాడిపత్రి జనసేన పార్టీకి తీరని లోటు.

... అంత్యక్రియలో పాల్గొన్న... జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, వాసగిరి మణికంఠ.

తాడిపత్రి మే 22 సీమ వార్త.

తాడిపత్రి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో సమాచారం తెలుసుకున్న గుమ్మడి అనంతరం జిల్లా జనసేన పార్టీ అగ్రనేతలు తాడిపత్రి చేరుకుని కిరణ్ పార్టీ ఉదయానికి కన్నీటితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోక సప్త హృదయాలతో ఘనని వాళులర్పించిన అహుడా చైర్మన్ టి సి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి గుంతకల్ నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ అనంతరం శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



అనంతరం తాడిపత్రి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డిని ధైర్యంగా ఉండాలని ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఘననివాళులు అర్పించిన జనసేన ప్రముఖులలో జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్ రెడ్డి, అంకె ఈశ్వరయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి నాగేంద్ర రాయదుర్గం, రాప్తాడు నియోజకవర్గం ఇన్చార్జులు మంజునాథ్ గౌడ, సాకే పవన్ జనసేన నాయకులు శ్రీ అంజి, భూపతి,సంపత్ గుంతకల్ నాయకులు గాజుల రాఘవేంద్ర,కథల వీధి అంజి, సుంకర నాగరాజు, సుబ్బయ్య, దోనిముక్కల విజయ్, అమర్, గోవర్ధనగిరి తాడిపత్రి నియోజకవర్గ జనసైనికులు, నాయకులు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# పుట్టపర్తి ఇక డెవలప్మెంట్ కు ఘన కీర్తి..!!

కొత్తచెరువు మే 22 సీమ వార్త.



పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పుట్టపర్తికి స్వర్ణయుగం ప్రారంభమైందని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి సుమారు 2లక్షల జనాభాకు సరిపడే శాశ్వత సమగ్ర త్రాగునీటి పథకానికి కొత్తచెరువు సమీపంలోని బుక్కపట్నం చెరువులో శుక్రవారం జిందాల్ వాటర్ వర్క్స్ ఇన్ఫ్రా లిమిటెడ్ ఏరియా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏషియన్ ఇన్ఫ్రాక్ట్ స్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ వారి సహకారంతో పుట్టపర్తి మున్సిపాలిటీకి మంజూరైన 136.26 సమగ్ర త్రాగునీటి పథకానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,

పుట్టపర్తి మున్సిపాలిటీ ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి పథకానికి రూ.136.26 కోట్లతో సమగ్ర త్రాగినీటి పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. 2018 19లో అప్పటి ఎమ్మెల్యే మంత్రి అయిన పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృషితో సహకారంతో 100.38 కోట్లతో ఈ ప్రాజెక్టు మంజూరైనప్పటికీ ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం దీన్ని గాలికి వదిలేయడంతో ప్రాజెక్టు రద్దు అయిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పుట్టపర్తి మున్సిపాలిటీ ప్రజల దాహార్తిని తీర్చడానికి సమగ్ర త్రాగునీటి పథకం ద్వారా 136. 26 కోట్లతో పనులు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ పనులను జిందాల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టి వచ్చే రెండేళ్లలో 2028 మే నాటికి పూర్తి చేస్తారని తెలిపారు.

పుట్టపర్తి ప్రజల ఎన్నో ఏళ్ల త్రాగునీటి సమస్యకు ఈ పథకం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.అలాగే బాబా ఆశీస్సులతో పుట్టపర్తి నియోజకవర్గానికి భారీ పరిశ్రమలు వస్తుండడం ఆనందకర విషయమన్నారు. ఆమడగూరు మండలంలో రూ.51,400 కోట్లతో ఏర్పాటు కానున్న రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో పుట్టపర్తి నియోజకవర్గం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి వైపు రాష్ట్రం మొత్తం దృష్టి సారించిందని, రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, తాగునీరు, పారిశ్రామిక అభివృద్ధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.పుట్టపర్తి మున్సిపాలిటీకి శాశ్వత త్రాగునీరు సరఫరా అయ్యేలా మంచి ప్రాజెక్ట్ మంజూరు కావడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా నీటిని చాలా పొదుపుగా వాడుకోవాలని నీటిని వృథా చేయవద్దని సూచించారు. ఇక్కడ ఉన్న పుట్టపర్తిలోని బుక్కపట్నం చెరువును,కొండలను చూస్తుంటే పాపికొండలు తలపించేలా ఉన్నాయని తెలిపారు. సత్య సాయి జిల్లాలోనీ అన్ని మున్సిపాల్టీల్లోని ప్రజల దాహార్తిని తీర్చడానికి సుమారు రూ.1000 కోట్లతో త్రాగునీటి పథకాలు మంజూరైనట్లు తెలిపారు. పుట్టపర్తి చిత్రావతి నదిలో కలుషితమవుతున్న మురుగునీరు నిర్మూలనకు రూ.1కోటి 50 లక్షలతో ఎస్టిపి ద్వారా చర్యలు తీసుకొని అడ్డుకట్ట వేస్తామన్నారు. 2055 నాటి జనాభా ఆధారంగా సుమారు రెండు లక్షల మంది ప్రజలకు 90 లక్షల లీటర్లు నీరు నిల్వ ఉంచేలా ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వృత్తాకా పడేసే చెత్తతో సేంద్రియ ఎరువులను తయారు చేసుకొని రైతులకు అందించే బృహత్తర కార్యక్రమానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా చెత్త లేని సమాజాన్ని తయారు చేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా సత్యసాయి పుట్టపర్తి జిల్లాను తయారు చేద్దామని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ , సత్య సాయి బాబా నడయాడిన పవిత్ర పుణ్యక్షేత్రమైన పుట్టపర్తికి రూ.136 కోట్లతో త్రాగునీటి ప్రాజెక్టు మంజూరు కావడం అభినందనీయం అన్నారు.పుట్టపర్తిలో 11700 కుళాయి కనెక్షన్లు కు ప్రతి ఇంటికి స్వచ్ఛ నీరు అందించాలని ఈ ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు . 2014- 2019 వరకు కొనసాగిన టిడిపి ప్రభుత్వంలో 100 కోట్లతో పుట్టపర్తికి త్రాగునీటి పథకాన్ని తీసుకొస్తే గత ప్రభుత్వ హయాంలో వాటిని ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఇలాంటి భారీ ప్రాజెక్టు రద్దు కావడం చాలా బాధాకరమన్నారు. తిరిగి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారంతో సుమారు 136.26 కోట్లతో ఈ ప్రాజెక్టు పునరుద్ధరణ చేసి శుక్రవారం పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారని అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గానికి సత్యసాయి బాబా ఆశీస్సులతో ఎన్నో భారీ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయని ఇక్కడ ఉన్న వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటు కావడం ఎంతో గర్వకారణమన్నారు అందుకు ప్రధానీ నరేంద్ర మోడీకి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిందాల్ కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసులు హర్షవర్ధన్ త్రిపాటి మనీ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, పబ్లిక్ హెల్త్ డి ఈ నరసింహమూర్తి ఈ సూర్యనారాయణ, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ,కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు , గంగాధర్ నాయుడు ,చెరువు సంఘం అధ్యక్షులు నవీన్ , సహకార సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ , రాజు, హర్ష కిరణ్ కుమార్ , మాధవి రాధ , తాహసిల్దార్ ఎంపీడీవో ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు


**మీలాంటి వారిని ప్రోత్సహిస్తా...ఉన్నత చదువుల ఖర్చులు భరిస్తా**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నదిమీ ఆలోచన మంచి ఉద్యోగం వరకే పరిమితం కాకూడదు...**

**ఉద్యోగాల సృష్టి కర్తలు కావాలి..మీరే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలిఫ్లైట్ ట్రిప్ ఎంజాయ్ చేయండి..**

**ఉన్నత ఆలోచనల వైపు అడుగులు వేయండిఅందరికీ నా శుభాకాంక్షలు.. శుభాశీస్సులు..**

**హ్యాపీ జర్నీ- ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్:** నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు గతంలో పర్యటించినప్పుడు తిప్పర్తి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఆ సందర్భంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ..మంచి టాప్ మార్కులు సాధించిన వారికి సర్ప్రైజ్ గిఫ్ట్ ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు తిప్పర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 10బిష్ట్ర లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మంత్రి శుక్రవారం నాడు హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో బహుమతులు అందజేశారు.వారి భవిష్యత్ ఆలోచనలు,ఉన్నత చదువులు లాంటి అంశాలపై గంటన్నరకు పైగా వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ఉన్నత విద్యకు భరోసాగా ఉంటానని విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు.అంతే కాకుండా వారికి సర్ప్రైజ్ గిఫ్ట్ కింద "విమాన ప్రయాణం" వైజాగ్,అరకు వ్యాలీ ట్రిప్ ఏర్పాటు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు. అందుకు సంబంధించిన ఫ్లైట్ టికెట్స్ వారికి అందజేశారు.శనివారం ఉదయం 8 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి 14మంది విద్యార్థిని,విద్యార్థుల బృందం విశాఖ పట్నం వెళ్లనున్నారు. వారికి అక్కడ త్రి స్టార్ హోటల్లో బస ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టీచర్,తన వ్యక్తిగత సిబ్బందిని మంత్రి వారి వెంట పంపుతున్నారు.చదువుతోనే మనిషికి విలువ...పేదరికం పోవాలంటే చదువొక్కటే మార్గమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు అని, అట్లాంటి వారిని ప్రోత్సహిస్తా...ఉన్నత చదువుల ఖర్చులు భరిస్తా అని మంత్రి అన్నారు. నల్లగొండలో ఎంతో ఉన్నత లక్ష్యంతో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో నిర్మించిన కోమటి రెడ్డి ప్రతీక్ బొట్టుగూడ ప్రభుత్వ హై స్కూల్ లో అడ్మిషన్ల కోసం క్యూ కట్టారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్న దనీ, విద్య కోసం 22వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని,తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి వాటి వల్లభవిష్యత్ లో పేద విద్యార్థులకు భరోసాగా ఉంటుందని అన్నారు."విద్యార్థుల ఆలోచన మంచి ఉద్యోగం వరకే పరిమితం కాకూడదు...ఉద్యోగాల సృష్టి కర్తలు కావాలి..మీరే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి" వారికి హితబోధ చేశారు. స్టార్ట్ అప్ కంపెనీలు స్థాపించి ఎదిగిన వారి గురించి వివరించి,అట్లాంటి వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందని తెలిపారు.మేము ఆకాశం వైపు చూస్తూ విమానం ఎప్పుడు ఎక్కుతామో అని అనుకునేవాళ్లమని,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సర్ సర్ప్రైజ్ గిఫ్ట్ కింద ఫ్లైట్ జర్నీ ఏర్పాటు చేయడం తమ జీవితంలో మరిచి పోలేని జ్ఞాపకం అని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఫ్లైట్ ట్రిప్ ఎంజాయ్ చేయండి..ఉన్నత ఆలోచనల వైపు అడుగులు వేయండి. అందరికీ నా శుభాకాంక్షలు.. శుభాశీస్సులు.. హ్యాపీ జర్నీ అంటూ మంత్రి వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు

## పసుపు పండుగ ను సక్సెస్ చేద్దాం..!!

అనంతపురం మే 22 సీమ వార్త.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడును పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పొదుపు చర్యల్లో భాగంగా తొలిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మహానాడుకు సంబంధించి అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శులు, కో క్లస్టర్ ఇన్చార్జిలు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పార్టీలో పొదుపు చర్యలను అమలు చేయాలనే ఉద్దేశంతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పసుపు పండుగను సరికొత్త సాంకేతికతతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు ఈ డిజిటల్ మహానాడు వేడుకలు జరుగుతున్నాయని, పార్టీ కేంద్ర కార్యాలయం 'ఎన్టీఆర్ భవన్' లో కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్టీఆర్ భవన్ నుంచే ప్రత్యేక స్టేజీని ఏర్పాటు చేసి మహానాడు ఆన్లైన్ కార్యక్రమాలను పార్టీ తీర్మానాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో క్లస్టర్ల వారీగా ప్రత్యక్ష ప్రసారం చేస్తారన్నారు. ఈ వేడుకల్లో కేడర్, క్షేత్రస్థాయి నాయకులు పాల్గొనే విధంగా అధిష్టానం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్నవారంతా ఈ వేడుకల్లో పాల్గొనేలా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. దీనిపై ముందే అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఈ డిజిటల్ మహానాడులో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రజా దర్బార్ లో పలు సమస్యలపై వినతులు**

నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఇందులో ప్రధానంగా తాగునీరు, రోడ్లు, భూ సమస్యలు, విద్యుత్, పాఠశాలలో అడ్మిషన్లు వంటి అంశాలపై అర్జీలు ఇచ్చారు. ప్రజలతో ఎమ్మెల్యే సునీత ఓపికగా మాట్లాడుతూ వారి సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తాగునీటి సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించామని... ఎక్కడైనా సమస్య ఉందని తెలిసిన వెంటనే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయడం, లేదా ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తున్నట్లు వెల్లడించారు. భూ సమస్యల విషయంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని... బాధితులకు పరిష్కారం చూపాలని లేదా సమస్యపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ప్రజా సమస్యల.....తక్షణ పరిష్కారమే ధ్యేయం..,!

**....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**

**....నల్లమాడలో 'ఒక నెల -- ఒక్క నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు' కార్యక్రమం**

**.... 97 అర్జీలుగాను 34 అర్జీలు అక్కడికక్కడే పరిష్కారం.**

**....ఆనందం వ్యక్తం చేసిన నల్లమడ మండల ప్రజలు**





నల్లమాడ, మే 22 సీమ వార్త

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయమని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే మరియు సక్రమంగా పరిష్కరించడమే లక్ష్యంగా చేపట్టిన విశిష్ట వ్యవస్థీకృత కార్యక్రమం "ఒక నెల -- ఒక్క నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు" శుక్రవారం నల్లమాడ మండల కేంద్రంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. నల్లమాడ గ్రామము లోని మండల పరిషత్ అధికారి కార్యాలయ ఆవరణంలో ఈ ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో చౌటుకుంటపల్లి గ్రామంలో జరిగిన భూ రీ-సర్వే తప్పులపై స్థానిక రైతులు, ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. నల్లమాడ తహసీల్దార్ ప్రత్యేక చొరవ తీసుకొని, ఈ అర్జీలను అక్కడికక్కడే స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దీనిపై పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి తక్షణమే స్పందిస్తూ తగిన ఉత్తర్వులను మంజూరు చేశారు. అదేవిధంగా, పుట్టపర్తి మండలమునకు సంబంధించి వచ్చిన భూ సమస్యల అర్జీలను కూడా అక్కడికక్కడే స్వీకరించి, పరిష్కరిస్తూ తగిన ఆదేశాలు జారీ చేశారు.ఈ వినూత్న కార్యక్రమంలో వివిధ మండలాల నుండి అర్జీలు రాగా, అధికారులు వాటిని పరిశీలించి రికార్డు స్థాయిలో అక్కడికక్కడే పరిష్కరించారు. నల్లమాడ మండలం మొత్తం 97 అర్జీలు రాగా, వాటిలో 34 సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించారు. మిగిలిన వాటిపై చర్యలు కొనసాగుతున్నాయి. పుట్టపర్తి మండలం మొత్తం 18 ఫిర్యాదులు నమోదు కాగా, అందులో 8 అర్జీలను విజయవంతంగా పరిష్కరించడం జరిగింది. బుక్కపట్నం మండలం ఈ మండలం నుండి మొత్తం 2 అర్జీలు అందాయి. వీటిని పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు నేరుగా గ్రామానికి తరలివచ్చి, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు మరియు ఇతర ప్రజా ఫిర్యాదులను ఎటువంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అక్కడికక్కడే పరిష్కరించడం పట్ల నల్లమాడ మండల ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,డిఆర్ఓ కొండయ్య,ఆర్డీఓ సువర్ణ, డివిజన్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.